క్లుప్తంగా

నేడు వాహన నందిసేవ

శ్రీకాళహస్తి: మహాశివరాత్రి (మాఘ బహుళ త్రయోదశి) సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ఇంద్ర విమానంపై స్వామివారు, చప్పరంపై అమ్మవార్లు పురవీధుల్లో విహరిస్తారు. రాత్రి 9.30గంటలకు నంది వాహనంపై స్వామివారు, సింహ వాహనంపై అమ్మవారు భక్తులను కటాక్షిస్తారు

మూలస్థానేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రేణిగుంట: మండలంలోని గాజులమండ్యంలో వెలసిన శ్రీకామాక్షి దేవి సమేత మూలస్థానేశ్వరాలయంలో గురువారం ధ్వజారోహణం, అభిషేక పూజలతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు ఆలయంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.

అంగన్‌వాడీలకు శ్రీసిటీ పరిశ్రమల చేయూత



మల్లవారి పాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలతో పలు కంపెనీల ప్రతినిధులు

శ్రీసిటీ(సత్యవేడు): శ్రీసిటీలోని పరిశ్రమలు కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా బుధవారం పలు అంగన్ కేంద్రాలకు రూ. 3.5 లక్షల విలువగల విద్యాసామగ్రి పంపిణీ చేశాయి. జపనీస్ కంపెనీస్ గ్రూప్(ఎస్‌జేసీజీ) ఆధ్వర్యంలో మల్లవారిపాళెం వెస్టు, మాదనపాళెం, రామచంద్రాపురం, తొండూరు సొసైటీ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు రూ. 2 లక్షలు విలువైన ఎల్‌ఈడీ టీవీ, అల్మారా, స్టూడెంట్ చైర్లు, ఆట వస్తువులు, గ్యాస్ స్టౌ, కుక్కర్ తదితర పరికరాలను, ఫ్రికాల్ పరిశ్రమ రూ. 1.5లక్షలు విలువైన రెండు ఇండక్షన్ స్టౌ, రెండు ఎల్‌ఈడీ టీవీలు, కుర్చీలు, భోజన ప్లేట్లు, ఆటవస్తులు అందించారు. ఆయా కంపెనీలను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్(కస్టమర్ రిలేషన్స్)రమేష్‌కుమార్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పామాయిల్ తోటల పెంపకంపై అవగాహన

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కారణి గ్రామంలో గురువారం పామాయిల్ తోటల పెంపకంపై ఉద్యానవన శాఖాధికారిణి యామిని రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ పామాయిల్ గింజలకు మార్కెట్‌లో డిమాండ్ ఉందని, రైతులకు మంచి లాభాలు వస్తాయని తెలిపారు.

గవర్నర్‌కు సాదర స్వాగతం



స్వాగతం పలుకుతున్న కలెక్టర్ లక్ష్మీశ

రేణిగుంట: రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు గురువారం రేణిగుంట విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది. తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు ఆయన ఉదయం 10.40గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇక్కడ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, పద్మావతి విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ భారతి, డీన్ సుధ, జేసీ శుభం భన్సల్, తిరుపతి కమిషనర్ అదితి సింగ్ తదితరులు స్వాగతం పలికారు. స్నాతకోత్సవ కార్యక్రమం ముగిసిన తరువాత ఆయన మధ్యాహ్నం 3.20 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఆయనకు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

జాబ్‌మేళాకు స్పందన

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ డిగ్రీకళాశాలలో గురువారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్‌మేళాకు స్పందన లభించింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మేళాకు 374మంది హాజరు కాగా, 270మంది ఎంపిక అయ్యారు. అందులో 25మంది షార్ట్‌లిస్టు అయ్యారు. ఎంపికైన వారికి నియామకపత్రాలు అందజేశారు.వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళలే మహరాణులు



మహిళా ఉపాధ్యాయులకు సత్కారం

సత్యవేడు: నేడు అన్ని రంగాల్లో మహిళలు అగ్రస్థానాల్లో రాణిస్తున్నారని హెచ్‌ఎం భారతి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం పుదుకుప్పం తమిళ ఉన్నత పాఠశాలలో మందస్తుగా జరుపుకున్నారు. మహిళా హెచ్ హెచ్‌ఎం భారతి, ఉపాధ్యాయులు కె. గ్రేస్ ప్రతిమ, జయంతిని సహచర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి, మెమెంటోలు అందజేశారు.

ఇల కైలాసం



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం ఇల కైలాసాన్ని తలపిస్తోంది. విద్యుత్, పుష్పాలంకరణలు భక్తులను కట్టిపడేస్తున్నాయి. ఆలయం మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాలంకరణలతో శోభాయమానంగా దర్శనమిస్తోంది.

రంజింపజేసిన కళా ప్రదర్శనలు

గురువారం ధూర్జటి ప్రాంగణంలో భక్తిరస నృత్య ప్రదర్శనలు రంజింపజేశాయి. శ్రీసాయి హేమంత్ బృందం నాసికతో ఫ్యూజన్ వాయిద్య ప్రదర్శన భక్తకోటిని ఆకట్టుకుంది. పరమశివుని గీతాలకు వర్ధన చేసిన నృత్య ప్రదర్శన కట్టిపడేసింది. ప్రవచనకర్త అనంతలక్ష్మి శివతత్వ మహత్యంపై ఉపన్యసించారు.

ఎమ్మెల్యేచే ఈషా టెంపుల్ ప్రారంభం

ఆలయ ప్రాంగణంలో శ్రీకాళహస్తి మహత్యాన్ని వివరించే తీరిలో ఏర్పాటు చేసిన ఈషా టెంపుల్‌ను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. శివపార్వతులు, నందీశ్వరుడు ప్రతిమలకు కర్పూర హారతులు పట్టారు. అలాగే గాలిగోపురం సమీపంలో ఏర్పాటు చేసిన శివపార్వతుల ఊయల చెట్టును ప్రారంభించారు. వీటి దర్శనానికి భక్తకోటి క్యూకట్టింది. అలాగే శివరాత్రి రోజున సేవలందించే వలంటీర్లకు టీషర్టులను డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆలయ ఈవో నాగేశ్వరరావు, ఆలయ మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆవిష్కరించారు.



ఈషా టెంపుల్‌లో శివునికి హారతి పడుతున్న ఎమ్మెల్యే





నాసికతో ఫ్యూజన్ వాయిద్య కచేరీ



వర్ధన నృత్య ప్రదర్శన



ఊంజల్ సేవ సెట్టింగ్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

మహిళాభ్యున్నతే జగనన్న లక్ష్యం



మహిళలకు వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

- 12401 మందికి రూ.13,82,52,900 జమ
- వైఎస్సార్ ఆసరా పంపిణీలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

ఏర్పేడు: రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని, వారి అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో 80 లక్షల మంది మహిళలు ఆనందంగా ఉన్నారన్నారు. జగనన్న మహిళల ఆనందం కోసమే పలు పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రూ.20 వేల కోట్లు విద్యారంగంపై ఖర్చు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిషు మీడియం, 8వ తరగతి విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్‌లు అందజేసినట్లు పేర్కొన్నారు. నలభై ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు ఇవన్నీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వంలో సుమారు 3 కోట్లు మంది మహిళలకు పథకాల లబ్ధి అందినట్లు చెప్పారు. ఏర్పేడు మండలంలో వైఎస్సార్ ఆసరా కింద 12401 మందికి మహిళలకు రూ.13,82,52,900 వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు.

చంద్రబాబుకు ఎందుకు ఓటు వేయాలి?

టీడీపీ నాయకులు మీ ఫోన్‌లకు బూటకపు మాటలు వినిపిస్తున్నారని, అలాంటి మాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తెలిపారు. 'నేను మంచి చేసి ఉంటేనే వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని' జగనన్న అడుగుతున్నారని, చంద్రబాబు అలా అడగలేక పోతున్నారన్నారు. అబద్దాలతో రాజకీయాలు చేయడమే చంద్రబాబు నైజమని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని సూచించారు. కరోనా సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పథకాలు సక్రమంగా అమలు చేసినట్లు పేర్కొన్నారు. కరోనా సమయంలో బొజ్జల కుటుంబం హైదరాబాద్‌కు పారిపోతే తాను శ్రీకాళహస్తి నియోజక వర్గంలోని గ్రామాలన్నింటికీ రూ.5.5 కోట్లు సొంత నిధులతో నిత్యావసర సరకులు, కోడిగుడ్లు, చికెన్ అంద జేసి నట్లు చెప్పారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తికి వెళ్లి జగనన్న మళ్లీ సీఎం కావాలని శ్రీకాళహస్తీశ్వర స్వామిని ప్రార్థించాలని కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఎంపీకి ఒకటి, ఎమ్మెల్యేకు ఒకటి రెండు సార్లు బటన్ నొక్కి వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు.



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

జగనన్న చిత్ర పటానికి క్షీరాభిషేకం

ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ క్రాంతి పథం మహిళలు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, గొర్రెలు, మేకలు వృత్తుల అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదవ్, ఏపీఎం పళణికుమార్, వైస్ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్‌యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, పార్టీ మండల అధికార ప్రతినిధి మునికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు పెంచలయ్య, రాజ్యలక్ష్మి, మునిరామయ్య, మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వీరరాఘవరెడ్డి, నాయకులు లోకనాథరెడ్డి, మునిరెడ్డి, చెంగల్‌రాయులు, రవి యాదవ్, మునిరత్నం రెడ్డి, ప్రభు, గురునాథం, రాజులపాలెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం



ఆసరా చెక్కు అందజేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

రేణిగుంట: మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంపూర్ణ తోడ్పాటునందిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. రేణిగుంట ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం మహిళలకు రూ.45కోట్లు వైఎస్సార్ ఆసరా చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్నకు బలం మహిళల దీవెనలేనన్నారు. మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరాలని నవరత్నాల పథకాల ద్వారా నేరుగా మహిళల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారని వివరించారు. గత ప్రభుత్వ మోసపూరిత పాలనకు, జగనన్న పాలనలో జరుగుతున్న సంక్షేమాన్ని బేరీజు వేసుకుని మరోసారి జగనన్నకు అండగా నిలవాలని కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నాలుగున్నర ఏళ్లలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసిన అభివృద్ధి 30 ఏళ్లు పాలించిన వారు ఎందుకు చేయలేకపోయారో ప్రజలు గుర్తించాలన్నారు. టీడీపీ హయాంలో పేదలకు ఒక్కసెంటు స్థలం కూడా ఇవ్వలేదని, ఎమ్మెల్యే రేణిగుంట మండలానికి 13 వేల ఇంటిపట్టాలు ఇప్పించారన్నారు. వాటిలో నాలుగువేల పట్టాలకు స్థలాలు చూపించలేదని, వారం లోపల పట్టాలు పొందిన వారందరికీ స్థలాలు చూపిస్తామని తెలిపారు. పేదల పక్షాన నిలిచే జగనన్నకు మరోసారి పట్టం కట్టాలని, తద్వారా సంక్షేమ పాలనను కొనసాగాలని ఆమె కోరారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, జువ్వల దయాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హసన్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పేరూరు పురుషోత్తంరెడ్డి, సర్పంచులు ఆవుల మునివెంకట్రామిరెడ్డి, మంజుల, మునిశేఖర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, రసూల్, ఖదీర్, జాన్‌బాబు, రఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాలు బహూకరణ



ఆభరణాలను అందజేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామికి గురువారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దంపతులు రూ.4లక్షలు విలువైన బంగారు, వెండి ఆభరణాలను అందజేశారు. వీటిని ఈవో నాగేశ్వరరావు స్వీకరించి కృతజ్ఞతలు తెలిపారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, అంజూరుతారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలి

రేణిగుంట: కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్రావు డిమాండ్ చేశారు. సీఆర్‌ఎస్‌లో గురువారం డివిజనల్ స్థాయి కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు ఆమోదయోగ్యం కాని నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19న సమ్మె నోటీసు ఇచ్చి, డిమాండ్లు నెరవేర్చకుంటే ఏప్రిల్ 1వ తేది నుంచి సమ్మె చేసేందుకు కార్మికులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజనల్ సెక్రటరీ సురేంద్రరెడ్డి ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనుండడంతో ఆయనను శంకర్రావు సన్మానించారు. యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే సంక్షేమ పాలన



మాట్లాడుతున్న సమన్వయకర్త నూకతోటి రాజేష్

వరదయ్యపాళెం : ప్రజల కష్టాలు తెలుసుకుని, వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లు సైనికుల్లా పనిచేయాలని సత్యవేడు నియోజక వర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ పిలుపునిచ్చారు. స్థానిక కేబీజీ కళ్యాణ మండపంలో గురువారం బుచ్చినాయుడుకండ్రిగ, సత్యవేడు, వరదయ్యపాళెం మండలాల బూత్ లెవెల్ ఏజెంట్లు, సభ్యులకు మేము సిద్ధం, మా బూత్ సిద్ధం వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజేష్ మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వారిని బూత్ వరకు తీసుకెళ్లి ఓటును వేయించుకునేలా వైఎస్సార్‌సీపీ బూత్ లెవెల్ ఇన్‌చార్జ్‌లు కృషి చేయాలని కోరారు. సత్యవేడు నియోజక వర్గంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల కోసం రూ.2 వేల కోట్లును ఖర్చు చేసినట్లు ఆయన వెల్లడించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి ఇంటికీ ఏదో ఒక పథకం కింద ప్రభుత్వం సహాయం అందిన విషయాన్ని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితేనే పథకాలు కొనసాగుతాయని నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. టీడీపీకి అవకాశం ఇస్తే జన్మభూమి కమిటీలతో మళ్లీ అవినీతికి తెర లేపుతుందని ఆరోపించారు. తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనరు వేలూరురాకేష్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రతి ఇంటిని బూత్ కమిటీ ఆధ్వర్యంలో గృహసారథులు, కన్వీనర్లు, నాయకులు కనీసం ఐదుసార్లు సందర్శించాలని కోరారు. తిరుపతి జిల్లా జేసీసీ కన్వీనర్ సనత్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదార్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, పార్టీ కన్వీనర్లు నాయుడు దయాకర్‌రెడ్డి, విద్యానాథరెడ్డి, జేసీసీ కన్వీనర్లు చిన్నా, భాస్కర్‌రెడ్డి, సోమశేఖర్, దేవాంగ సంక్షేమ డైరెక్టర్ తిలక్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల సురేష్, వైస్ ఎంపీపీ శ్యామలమ్మ, జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనే జగనన్న ధ్యేయం



ద్విచక్ర వాహన ర్యాలీలో పవిత్రారెడ్డి,నాయకులు

ఏర్పేడు: మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గోవిందవరం పంచాయతీ పరిధి గోవిందవరం, బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండలంలోని ముసలిపేడు నుంచి గోవిందవరం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. 150 ద్విచక్ర వాహనాలు, 15 కార్లతో ర్యాలీ లో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధితోపాటు సుపరిపాలన అందించడమే ధ్యేయంగా సీఎం జగనన్న పనిచేస్తున్నట్లు వివరించారు. కరోనా వేళ కానరాని టీడీపీ, జనసేన నాయకులు ఎన్నికలకు ముందు ప్రజల వద్దకు వస్తున్నారని, అలాంటి నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జమళ్ల శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, నాయకులు మునిరత్నం నాయుడు, వెంకటరమణ నాయుడు, బి.మునిరత్నం నాయుడు, రాజశేఖర్‌రెడ్డి, శేఖర్ నాయుడు, మోహనరావు, బత్తినాయుడు, గురునాథం, రాంబత్తెయ్య, యల్లయ్య, రవి యాదవ్, గుణశేఖర్ నాయుడు, మహేష్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బిస్కెట్ల వితరణ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం జరుగనున్న మహాశివరాత్రిని పురస్కరించుకుని పట్టణానికి చెందిన అరుణమెడికల్స్ అధినేత గురువారం రూ.15వేలు విలువ చేసే బిస్కెట్లను దేవస్థానం అధికారులకు అందజేశారు. క్యూల్లో ఉండే భక్తులకు అందించాలని కోరారు.

అశ్వంపై పళ్లికొండేశ్వరస్వామి కటాక్షం





ఆలయంలో ఎంపీ గురుమూర్తి, సమన్వయ కర్త రాజేష్, అశ్వ వాహనంపై స్వామివారు

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లిలో ప్రసిద్ధ శ్రీసర్వ మంగళ సమేత పళ్లికొండేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఎనిమిదో రోజు అశ్వ వాహనంపై స్వామివారు విహరించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు, అలంకరణలు జరిగాయి. హోమ పూజలు చేపట్టారు. పది గంటలకు ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వకర్త రాజేష్ ఆలయానికి విచ్చేశారు. పాలక మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి కె.రామచంద్రరెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు.